

బీఆర్‌ఎస్‌లో చేరిన తిమ్మారెడ్డిపల్లి కాంగ్రెస్, బీజేపీ నాయకులు

## అన్నిరంగాల్లో గజ్వేల్ అభివృద్ధి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 5 : సీఎం కేసీఆర్‌లోనే గజ్వేల్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లిలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్యతో కలిసి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అభివృద్ధి యజ్ఞంలా కొనసాగాలంటే బీఆర్‌ఎస్ మరోసారి అధికారంలోకి రావాలన్నారు.

**బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు..**

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నుంచి 100 మంది నాయకులు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మరోవైపు బందారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు ఎంపీపీ సుగుణాదుర్గయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

## భారీ మెజార్టే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కష్టపడాలి



మాట్లాడుతున్న మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి

గజ్వేల్, నవంబర్ 5 : కేసీఆర్‌కు లక్ష ఓట్ల మెజార్టే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ కమిటీ సభ్యుడు ఓటర్లను కలిసి కేసీఆర్‌కు ఓటు వేయాలని కోరాలని, అప్పుడే మంచి మెజార్టీ వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతోనే నేడు రాష్ట్రంలో మోడల్ పట్టణంగా మారిందన్నారు. ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌కు మున్సిపల్‌లోనే అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ గుంటుక శిరీషారాజు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు దేవేందర్, సురేశ్, అరుణ, హైదర్‌పటేల్, నాగరాజు పాల్గొన్నారు.

## తెలంగాణలో సర్వేలన్నీ బీఆర్‌ఎస్‌కే అనుకూలం

గజ్వేల్, నవంబర్ 5 : తెలంగాణలో ఇప్పటివరకు చేపట్టిన సర్వేలన్నీ బీఆర్‌ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని, తప్పకుండా తెలంగాణలో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావడం ఖాయమని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీగిరిపల్లిలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ ప్రభుత్వాన్ని దీవించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని, ప్రతి గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ భవనాలతోపాటు సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, కుల సంఘాల భవనాలు నిర్మించామని తెలిపారు. ఎన్నికల్లో కేసీఆర్‌కు గ్రామం నుంచి అత్యధిక మెజార్టీని కట్టబెట్టాలని కోరారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, రైతుబంధు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గజ్వేల్ : మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్

# లక్ష ఓట్ల మెజార్టే లక్ష్యంగా పనిచేయాలి

- కేసీఆర్ గెలుపు ఎప్పుడో ఖాయమైంది
- బీఆర్‌ఎస్‌కు మరోసారి అధికారం కట్టబెడదాం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచార అస్త్రాలు
- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి



8వ వార్డులో బూత్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, నాయకులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 5 : గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని, భారీ మెజార్టే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిలు పాతూరి సుధాకర్‌రెడ్డి, మడుపు భూంరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞా గార్డెన్స్‌లో 18వ వార్డు కమిటీ సమావేశం నిర్వహించారు. 8వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్ ఆధ్వర్యంలో, పీఎన్ఆర్ గార్డెన్స్‌లో 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీకిషన్‌రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ శీర్ల శ్యామలామల్లేశం, 19వ వార్డులో కౌన్సిలర్ గుంటుకు శిరీషారాజు ఆధ్వర్యంలో వార్డు కమిటీల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గానికి అడగకుండానే అన్ని ఇచ్చారన్నారు. సమైక్య పాలనలో రోడ్లు గుంతలమయంగా ఉండేదని, ఇప్పుడు రహదారులు అద్దంలా మెరుస్తున్నాయని చెప్పారు. లక్ష ఓట్ల మెజార్టీని సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు సూచించారు. యూత్ నాయకులు ఎన్సీ సంతోష్ మాట్లాడుతూ ఐటీపరంగా తెలంగాణ రాష్ట్రం ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అమెజాన్ లాంటి కంపెనీలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉద్యోగులు కల్పించిన ఘనత మంత్రి కేటీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కోరారు.

**అభివృద్ధిని చూసి ఓటు వేయండి**
**– ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**

సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని 8వ వార్డు కార్యకర్తలకు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సూచించారు. 8వ వార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దూసుకెళ్తుందన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి ప్రతిఒక్కరితో ఓటు వేయించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

**బండరాళ్లను మంచినీళ్ల గుట్టగా మార్చిన సీఎం**
**– మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గ ప్రజల తాగునీటి కోసం కోమటి బండ బండరాళ్ల గుట్టను మంచినీళ్ల గుట్టగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి అన్నారు. పీఎన్ఆర్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలియని గజ్వేల్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ అభివృద్ధి రుచి చూపించారన్నారు. సీఎం కేసీఆర్ ఎల్లాప్పుడు ప్రజల బాగు గురించే ఆలోచిస్తారని, అలాంటి వ్యక్తిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఆయా సమావేశాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ఆయా వార్డుల అధ్యక్షులు పోచయ్య, శ్రీనివాస్, ఇక్బాల్, భాను, రాష్ట్ర నాయకులు విరాసత్ అలీ, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి, నాయకులు నర్సింగరావు, ఉమర్, సత్యనారాయణ, హైదర్‌పటేల్, మల్లేశంగౌడ్, అమరేందర్‌రావు, రమణారెడ్డి, స్వామి, నర్సింహులుగౌడ్, కరీం, రవిగౌడ్, సంపత్‌గుప్తా పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్ అభివృద్ధి



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ

జగదేవ్‌పూర్, నవంబర్ 5 : గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టమని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ మూడోసారి సీఎం అయితే గజ్వేల్ ప్రజల దశాదిశ పూర్తిగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో గజ్వేల్ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని సూచించారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గజ్వేల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అంతకుముందు ఆయన మండల నాయకులతో కలిసి గడపగడపకూ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, కొండపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ బాలేశంగౌడ్, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సర్పంచులు యాదవరెడ్డి, కుమార్, రాజు, రాజేశ్వరీరవి, భిక్షపతి, బీఆర్‌ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కవిత, జగదేవ్‌పూర్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఐలయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సృష్టించనున్న కేసీఆర్



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి

ములుగు, నవంబర్ 5 : అన్నివర్గాల సంపూర్ణ మద్దతుతో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొలువుదీరి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టించనున్నారని డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి అన్నారు. ఆదివారం ములుగు మండలం క్షీరసాగర్, వాగునూతి గ్రామాల్లో బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి అర్జున్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, మండల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఎంపీటీసీ కొన్యాల మమతాబాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో అంజిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్‌ను లక్ష ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిపించుకోవడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి పెద్దకొడుకులా కేసీఆర్ అండగా నిలిచారన్నారు.

**సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం**
**– బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా**

సమైక్య పాలనలో కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణ.. సీఎం కేసీఆర్ పాలనలో సుభిక్షంగా మారిందని బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా అన్నారు. క్షీరసాగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తాగునీటి కోసం మహిళలు మైళ్లదూరం నడిచేవారని, నేడు కేసీఆర్ ప్రత్యేక చొరవతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు వస్తుందని చెప్పారు. బీడు భూములను సైతం పచ్చని మాగాణిగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్ సొంతమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గణేశ్ గుప్తా, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అక్షితారెడ్డి, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలకృష్ణ, సర్పంచ్ యాదమ్మానర్సింగరావు, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.